సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...


ఆదివారం 09 మార్చి
2025 , పేజీలు 07

అదిలాబాద్ - మంచిర్యాల
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్



బాలల సంరక్షణపై
# ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో బాలల సంరక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సారించి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో బాలసదనం భవనం నిర్మాణానికి డి.సి.పి.ఎ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమాసాగర్ రావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్‌లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో నూతన బాల సదనం భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా బాల సదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధికి మరింత అవకాశం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మరొక అవకాశాన్ని కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సంఘాల అభివృద్ధి దిశగా హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో శనివారం సాయంత్రం మహిళా సంఘాల అద్దె బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుండి బయలుదేరుతున్న 2 బస్సులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళ సంఘాలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రతి మహిళ సమాఖ్యకు ఒక బస్సు చొప్పున కొనుగోలు చేసి ఆర్.టి.సి.కి ఇస్తున్న సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా నుండి మహిళా సంఘాల నాయకులు 100 మంది 2 బస్సులలో వెళున్నారని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్. సబ్సిడీని
# సద్వినియోగం చేసుకోండి

**.... జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**
భూములను రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోనీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దరఖాస్తు దారులు , సబ్ రిజిస్టర్ రైటర్స్ కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకొని రెగ్యులరైజేషన్ కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించిందన్నారు. 25% తగ్గింపు ను దరఖాస్తు దారులు వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 31 లోపు అవకాశం ఉందని జిల్లాలోనీ రెండు మున్సిపలిటి పరిధిలో 3529 దరఖాస్తులు రాగా 3102 గుర్తించి ఎల్ ఆర్ ఎస్ కట్టేందుకు లెటర్స్ పంపించడం జరిగిందన్నారు. 335 గ్రామపంచాయతీలలో 4170 దరఖాస్తులు రాగా 1665 పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 32 మంది ఎల్ ఆర్ ఎస్ కట్టి ప్రెసిడింగ్ లు పొందినట్లు వివరించారు. సులభతరమైన సేవలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ కట్టిన దరఖాస్తుదారుడు పూర్తి హక్కులను పొందుతారని తెలిపారు. గతంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని కానీ ఇప్పుడు ఎల్ ఆర్ఎస్ రుసుము చెల్లిస్తే సంబంధిత అధికారులు పరిశీలిస్తారన్నారు. ఇంటి నిర్మాణంలో ఇబ్బందులు లేకుండా ఉండాలంటే తప్పనిసరిగా ఎల్ ఆర్ ఎస్ కట్టాల్సి ఉంటుందన్నారు. బ్యాంకు రుణ సౌకర్యం కూడా పొందవచ్చని తెలిపారు. సమస్యలు నివృత్తి చేసుకునేందుకు గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులను నేరుగా వెళ్లి కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి యశ్వంత్ సంబంధిత అధికారులు ,దరఖాస్తుదారులు పాల్గొన్నారు.కాగజ్ నగర్ మున్సిపాలిటీ హెల్ప్ డెస్క్ నెంబర్- 6300688040 , 9494791569.ఆసిఫాబాద్ మున్సిపాలిటీ హెల్ప్ డెస్క్ నంబర్- 9666468821. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ నంబర్- 9490873390 తోపాటు అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి నంబర్లతో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరిగినది. కావున ఎల్ఆర్ఎస్. దరఖాస్తుదారులు ఏవైనా సందేహాలు, సహాయం అవసరం ఉన్నట్లయితే ఈ హెల్ప్ డెస్కులో సంప్రదించాలని కోరారు.




మహిళలు అన్నిరంగాలలో
# ఉన్నతంగా ఎదగాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో




పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపి ప్రారంభించారు. బేటి బచావో బేటి పడావో, మహిళా సాధికారిక నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలందరూ స్వశక్తితో జీవితంలో ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. (మిగితా.. 2లో)

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలన్నారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలని తెలిపారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వైఎస్ఆర్సిపి పార్టీల ప్రతినిధులు గాజుల రవికుమార్, కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, మహమ్మద్ నయీమ్, నరేష్ లు, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో
## మహిళా పోలీసుల సేవలు అద్భుతం

**- సిఐ శశిధర్ రెడ్డి**



**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**
పోలీసు శాఖలో మహిళా పోలీసుల సేవలు అద్భుతమని సిఐ శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్లు సౌజన్య, అశ్వీత, హోంగార్డ్ ఉమా, సిబ్బంది జయమ్మ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ వృత్తి అంటేనే భయపడే రోజుల నుంచి పోలీసు వృత్తి అంటే ఒక సామాజిక బాధ్యత అనే స్థాయికి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రగతి వైపు దూసుకుపోతున్నారని అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళల సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, అదనపు ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 09 మార్చి 2025


### కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి

# దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలకమైనది

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు అన్ని రంగాలలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ



శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్రావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫన్లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశం ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఆర్మీ, నేవి, ఎయిర్ఫోర్స్, శాస్త్రవేత్తలుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి రంగంలో వారి ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలు సాధిస్తున్న విజయాలకు గుర్తింపునిచ్చి మరింత ప్రోత్సాహించాలని అన్నారు. లింగ బేధం లేకుండా అబ్బాయిలను, అమ్మాయిలను ఒకేలా చూస్తూ సమాన అవకాశాలు కల్పించాలని, తద్వారా మహిళలు ఎదగడానికి ఎక్కువ అవకాశాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఆర్థిక స్వావలంబన పొందడంలో అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రశంసా పత్రాలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు అన్నిరంగాలలో

# ఉన్నతంగా ఎదగాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

మొదటి పేజీ తరువాయి...

నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. ప్రత్యేకంగా నిర్మల్ జిల్లాలో ఉన్నత స్థాయిలో అధికారులందరూ మహిళలే ఉన్నారని, ఇది చాలా గొప్ప విషయం అని తెలిపారు. మహిళా సాధికారితకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలుపరుస్తున్నాయని, అర్హులైన వారందరూ పథకాలాన్నింటినీ ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలన్నారు. ఆడపిల్లల కోసం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం అమలు పరిచి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా గత 45 రోజుల నుంచి జిల్లాలో పలు కార్యక్రమాల ద్వారా మహిళల హక్కులు, చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళల రక్షణకు తోడ్పడే పలు హెల్ప్ లైన్ నెంబర్ లపై అన్ని విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మహిళలు పురుషుల కంటే ఏమీ తక్కువ కాదని, నేటి సమాజంలో అంతరిక్ష రంగంలో కూడా మహిళలు భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. విద్యార్థులంతా చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. మెరుగైన కుటుంబ నిర్మాణం అనేది మహిళ మీద ఆధారపడి ఉంటుందన్నారు. జిల్లాలో జీవితంలో మహిళల ప్రాముఖ్యతపై పురుషులచే వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక, ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ లు నాగలక్ష్మి, నాగమణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, మెప్మా పీడీ సుభాష్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మిషన్ శక్తి కోఆర్డినేటర్ సరిత, ఎస్ హెచ్ జి మహిళలు, ఎన్ సిసి విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

# ఘనంగా అంతర్జాతీయ

### మహిళా దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల టౌన్, మార్చ్ 8,సూర్య మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవము పురస్కరించుకుని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా శ్యామల దేవి జాయింట్ కలెక్టర్ ఆదిలాబాద్ పాల్గొనగా టీఎన్జీవో భవన్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో మహిళా జిల్లా నాయకులు కేజియారాణి ,సునీత,పద్మలత ఆధ్వర్యంలో జిల్లా లోని మహిళ ఉద్యోగులు ఘనంగా ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలు లో పాలుగోన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా హాజరైన శ్యామలాదేవి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ముందుండాలని పురుషులతో సమానంగా అవకాశాలు పొందాలని అన్నారు. అన్ని రంగాలలో స్త్రీలు ముందుండాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతు స్త్రీ లేనిదే జననం లేదని,గమనం లేదని అన్నారు. ఈ సృష్టిలో అన్నిటికీ మూలమైనది స్త్రీ అని అన్నారు. కావున సమాజంలో స్త్రీలను ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అద్యక్షులు శ్రీ శ్రీపతి బాపు రావు,కోశాధికారి ఏ సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు కేజియా రాణి,శ్రీనివాస్,రామ్ కుమార్,తిరుపతి,అంజయ్య,నరేందర్ సంయుక్త కార్యదర్శిలు సునీత,పద్మలత,ప్రభు, రవికిరణ్,పబ్లిసిటీ సెక్రటరీ యూసఫ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్,మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ,విజయ,మోసిన్,కుమార్,సంజీవ్, ప్రణవానంద్,తదితరులు పాల్గొన్నారు.



## అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

### - సీఐ అల్లం నరేందర్

**లక్షెట్టిపేట, మార్చి08, సూర్య మేజర్ న్యూస్ :** అన్నిరంగాల్లో మహిళలు ముదుండాలని లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పోలీస్ స్టేషన్లో మహిళ కానిస్టేబుళ్లను సీఐ నరేందర్, ఎస్సై సతీష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. . సృష్టికి మూలం మహిళలని , మహిళ లేనిదే పురుషులు కూడా ఏది సాదించలేరన్నారు. మహిళలను



గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. అనంతరం ఎస్సై సతీష్ మాట్లాడుతూ.. మహిళల రక్షణకై ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి మాజీ కమిటీని సన్మానించిన సభ్యులు

**రామకృష్ణాపూర్, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్.** ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి కమిటీ ఫిబ్రవరితో కాలపరిమితి ముగియడంతో ఆ కమిటీనీ రద్దు చేస్తున్నట్లు కమిటీ ముఖ్య సలహాదారు ఈదునూరి సారంగరావు తెలిపారు. సంవత్సర కాలంగా కమిటీని ఏకతాటిపై నడిపించిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులకు వారి సేవలను గుర్తించి సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కమిటీని ముందుకు కొనసాగే విధంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పిఎస్టీలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు అయ్యేంతవరకు సలహాదారు ఆధ్వర్యంలో అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో కన్వీనర్ గా ఈదునూరి సారంగారావు, సభ్యులుగా అరెల్లి గోపికృష్ణ, నాంపల్లి గట్టయ్య, బండ అమర్నాథ్ రెడ్డి, ఎన్.శ్రీనాథ్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఏర్పాటు అయ్యేవరకు ఈ కమిటీ కొనసాగుతుందని, అప్పటి వరకు ప్రతి సభ్యుడు సహకరించాలని సభ్యులు కోరారు.



## స్త్రీ శిరస్సు వంచితే అది సహనం

### - ఎంపీడీవో ఉమర్ షరీఫ్

**జన్నారం, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్ :** స్త్రీ శిరస్సు వంచితే అది తన సహనం, ఆగ్రహిస్తే వదలని అగ్నికణమని, ఆమె ప్రేమ పొందడం ఒక వరమని, సృష్టికి కారణమైన ఆమెను మించిన శక్తి ఏది లేదని మండల అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జన్నారం మండలం పోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో ఉమర్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలో కార్మికులుగా పనిచేస్తున్న పలువురు మహిళలతో పాటు ఇతర మహిళలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉమర్ షరీఫ్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాణం పోసే దేవుడు సైతం కంటికి కనపడకుండా ఉంటాడేమో కానీ తన ప్రాణాన్ని పణంగా పెట్టి జన్మనిచ్చిన తల్లి మాత్రం తన ప్రాణం ఉన్నంతవరకు బిడ్డ కోసం తపిస్తూనే ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. మహిళలను చిన్నచూపు చూడటం మంచిది కాదని మహిళలంటే ఆదిశక్తి అని అలాంటి మహిళలు అన్ని రంగాల్లో ముందుండవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వాలు సైతం మహిళలకు రిజర్వేషన్ కల్పించి అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.

### మండల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో...

ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను మండల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సైతం ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా రాజకీయాల్లో సైతం కీలక పాత్ర పోషించాలని మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరామోజు కొండయ్య అన్నారు. స్వార్థం, కల్మషం లేని స్వచ్ఛమైన ప్రేమను పంచే మహిళా మూర్తులకు పురుషులు ఎంత చేసిన తక్కువేనని అన్నారు. ఈ వేడుకల్లో పొనకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కార్యదర్శి రేగొండ రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్ కుమార్, మండల అభివృద్ధి కమిటీ సభ్యులు కోడూరు చంద్రయ్య, కడార్ల నరసయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ తదితరులున్నారు.



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**బెల్లంపల్లి,మార్చి 08,సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో బెల్లంపల్లి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర సీవోఈ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇక్కడే వసతి గృహంలో నిద్ర చేశారు. కలెక్టర్ తరగతి గదులను, బోజనశాల, వంటశాల, ఆర్ వో ప్లాంట్, టాయిలెట్స్ బ్లాక్ ను, కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రిన్సిపల్ డి శ్రీధర్ ను ఆదేశించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని



కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200శాతం పెంచిందన్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన భోజనం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు.



పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో రాత్రి బస చేశారు. జిల్లా కలెక్టర్ వెంట బెల్లంపల్లి ఆర్డీవో పి హరికృష్ణ ,పాటశాల ప్రిన్సిపల్ డి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

### జంపన్న గద్దెను కాల్చి ధ్వంసం చేసిన

# దుండగులను కఠినంగా శిక్షించాలి

### -భాజపా జిల్ల అధ్యక్షులు

**చింతలమానేపల్లి, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని డబ్బా గ్రామంలో గల సమ్మక సారక్క గద్దెల వద్ద గల జంపన్న గద్దెకి నిప్పు అంటించిన గుర్తుతెలియని దుండగులు. శుక్ర వారం రాత్రి జంపన్న గద్దెకు అగ్ని ప్రమాదం జరిగిందని తెలుసుకున్న బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం సందర్శించి పూజారితో ఎలా



జరిగిందన్న విషయం అడిగి తెలుసుకొన్నారు. కొమురం భీమ్ జిల్లాలో హిందూ దేవాలయాల మీద జరుగుతున్న అగాయిత్యాలు,హుండిల దొంగతనాలు పట్టించుకోవడం లో పోలీస్ యంత్రాంగం విఫలం అయిందని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వెంటనే స్పందించాలని అన్నారు. ఈ విషయం లో ఉన్నత అధికారులు డి.ఎస్.పి, ఎస్.పిల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది. పూజారి, బిజెపి మండల అధ్యక్షులు డోకే రామన్న, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ సందేశాల కోసం హెల్ప్ డెస్క్

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్ మార్చి 8,సూర్య మేజర్ న్యూస్**
అనుమతి లేని లే అవుట్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను



పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు హెల్ప్ డెస్క్ (సహాయ కేంద్రాన్ని ) ఏర్పాటు చేసి దరఖాస్తుదారులకు సహాయం చేసే దిశగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలిపారు ఈ సందర్భంగా లే అవుట్ క్రమబద్ధీకరణ పై ఏమైన సందేహాలు ఉంటే కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఎర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్ : 8309959444 కృష్ణ చైతన్య, మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్‌కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆన్నారు ఈ నెల మార్చి 31 లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించే వారికి 25 శాతం రిబేట్ వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి తెలిపారు.

# లోక్ అదాలత్ తో కేసుల తక్షణ పరిష్కారం

### -న్యాయమూర్తి అసదుల్ల షరీఫ్

**లక్షెట్టిపేట, మార్చి08, సూర్య మేజర్ న్యూస్:**
లోక్ అదాలత్ తో కేసులు తక్షణమే పరిష్కరించబడతాయని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని న్యాయస్థానం ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీకి ఆమోదయోగ్యమైన 1082 కేసులను పరిష్కరించారు. అనంతరం జడ్జి అసదుల్ల షరీఫ్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసుల్లో కక్షిదారులు రాజీ పడితే వెంటనే పరిష్కరించి ఇరుపక్షాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఒకసారి లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసులు తిరిగి అప్పీళ్ళు చేయరాదన్నారు. కోర్ట్ ల వెంట తిరిగి విలువైన సమయం, ధనం వెచ్చించడం కంటే రాజీ మార్గమే రాజా మార్గమని సూచించారు. అనంతరం పలువురు కక్షిదారులకు కేసులపై అవగాహన కల్పించి కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్, ఏ జీ పీ సత్యం, న్యాయవాదులు భూంరెడ్డి, కోమిరెడ్డి సత్తన్న,పద్మ,రాజేశ్వర్, ప్రదీప్, రెడ్డిమల్ల ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.



## మహిళలే మహారాణులు

### - ఇంట గెలిచి రచ్చ గెలవండి- తాండూర్ సీఐ కుమారస్వామి

**తాండూర్, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల




బలాన్ని శక్తిని సూచిస్తుందని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజున తాండూర్ మండల కేంద్రంలోని తంగళ్ళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుమారస్వామి మాట్లాడుతూ మహిళలూ మిమ్మల్ని మీరు నమ్ముకోవడం ఎప్పుడూ ఆపకండి. ఎందుకంటే అదే మిమ్మల్ని శక్తివంతులుగా మారుస్తుంది, అడ్డంకులను బద్దలు కొట్టి, సాధించేందుకు అడుగు ముందుకే వెయ్యండి, అలాగే ప్రతి మహిళ ఇంట్లో గెలిచి రచ్చ గెలవాలని సమస్యలు అనేవి మన కుటుంబం నుండే ప్రారంభం అవుతావని అలాంటి వాటిని పరిష్కరించే దిశగా అడుగు ముందుకు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 107ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కే సి జి ఎఫ్ కేశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఒక బలమైన స్త్రీ తన కోసమే కాదు ఇతరుల కోసం కూడా నిలబడుతుంది, పోరాడుతుంది, తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ.స్త్రీ ఉనికిలేని జీవమే లేదు అని అన్నారు. మాదారం ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ అక్షరాలలో స్త్రీకి పూర్తి నిర్వచనం చెప్తూ అ - అపురూపమైనది,ఆ - ఆప్యాయత పంచేది, ఇ-ఇంటికి దీపం వంటిది,ఈ- ఈశ్వరుడి మూడోకన్నులాంటిది ,ఉ- ఉన్నంతలో సర్దుకుపోయేది , ఊ - ఊరటనిచ్చేది , ఋ - ఋణం తీర్చుకోలేని సేవచేసేది,ఎ- ఎన్ని ఇబ్బందులు ఎదురైనా,ఏ - ఏకాగ్రత కోల్పోకుండా ఐ - ఐనవారికోసం , ఒ - ఒంట్లో శక్తినంతా ధారపోస్తూ , ఓ-ఓరిమితో నేరిమితో , ఔ - ఔదార్యం చూపేది , అం - అందరి అవసరాలూ తీర్చేది , అః - అః అనిపించేది అని లింగ బేధం లేకుండా అందర్నీ సమానంగా చూడాలని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా కేక్ కట్ చేపించి మిఠాయిలు పంచి వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళామనులను ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా పారిశుధ్య కార్మికులకు రెవెన్యూ సిబ్బందికి విద్యాశాఖ సిబ్బందికి ఉపాధ్యాయురాలకు పోలీస్ శాఖ సిబ్బందికి తదితరులకు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఏఎస్ఐ సునీత, వాసవి క్లబ్స్ 107 ఏ సంయుక్త కార్యదర్శి కె సి జి ఎఫ్ శ్రీకాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# మహిళల అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి

**దిలావర్పూర్ మార్చ్ 8 సూర్య మేజర్ న్యూస్**
మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి జరుగుతుందని దిలావర్పూర్



మండల పంచాయతీ అధికారి గోవర్ధన్ అన్నారు. మహిళల దినోత్సవం పురస్కరించుకొని దిలావర్పూర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన మహిళా సిబ్బందిని శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయునిలు ,ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు, మహిళా పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### చాకచక్యంగా దొంగను

# పట్టుకున్న సోన్ పోలీసులు

**సోన్, మార్చి 8 సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని న్యూ వెల్మెల్ గ్రామంలో గల సౌమ్య ఫెర్టిలైజర్ షాప్ నందు ఈ నెల 6వ తేదీన 96,000/- రూపాయలు దొంగలించిన దొంగను సిసి కెమెరా నందు లభించిన ఎవిడెన్స్ తో 7వ తేదీ శుక్రవారం నాడు దొంగను సోన్ పోలీసులు పట్టుకోవడం జరిగిందని ఏఎస్పి రాజేష్ మీనా శనివారం ప్రెస్ మీట్ లో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు బీహార్ రాష్ట్రానికి చెందిన సాకట్ యాదవ్ అనే వ్యక్తి గత 12 సంవత్సరాల నుండి సౌమ్య ఫర్టిలైజర్ షాపు యజమాని వద్ద పనిచేస్తున్నాడని, యజమాని షాపులో చొరబడి దొంగతనం చేశాడని తెలిపారు. నిందితుడిని పట్టుకొని మొత్తం సొమ్ము ను స్వాధీన చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంత త్వరితగతిన కేసును ఛేదించిన సోన్ సిఐ నవీన్ కుమార్ ను, ఎస్సై గోపిని, మమడ ఎస్సై శ్రీకాంత్‌ను, సిబ్బంది భీమన్న , ముజమిద్‌లను ఎస్పీ జానకి షర్మిల, ఎస్పీ రాజేష్ మీనా లు అభినందించారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్**

**మంచిర్యాల టౌన్, మార్చ్ 8,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలు అన్ని రంగాల్లో రాణించి,సమానత్వం,సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ అంజనేపుత్ర రియల్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రం



లోని చున్నం బట్టి వాడలో గా సంస్థ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మగా,ఆలిగా,పోరాట జ్వాలవై,ఆశయాల బాటవై,ఈసృష్టికి మూలమై,మానవుడి మనుగడకు ప్రాణమై,అన్నిట్ల సగభాగమై,అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ డైరెక్టర్లు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సహకారంతోనే సమాజాభివృద్ధి

**- రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏ.గోపి.**

**బెల్లంపల్లి, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్:**

మహిళల సహకారంతోనే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని బెల్లంపల్లి అసిస్టెంట్ రైల్వే డివిజనల్ ఇంజనీర్ ఏ. గోపి తెలిపారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా



శనివారం రోజున స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్ లో రైల్వే మహిళా ఉద్యోగులకు విస్టిల్ చైర్, రంగేళి, స్పూన్ లెమన్ వంటి క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ క్రీడల్లో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు డివిజనల్ మెడికల్ ఆఫీసర్ ఏ. ప్రణీత తో కలిసి, ఏడీఈఎన్ గోపి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల తోడ్పాటుతోనే సమాజం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా శక్తిని మించిన శక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ సెక్రటరీ ఒద్ది రమేష్, జాయింట్ సెక్రెటరీ డిపి సాల్మన్ రైల్వే మజ్దూర్ యూనియన్ చైర్మన్ ఎస్ నాగరాజు,సెక్రటరీ జీ సంబ శివుడు, పెద్ద సంఖ్యలో మహిళలు మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు. అంతకు ముందు మహిళలు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపు కున్నారు. రైల్వే ఇన్స్ ట్యూట్ లో డీ ఎం వో ఆద్వర్యంలో మహిళలకు వైద్య శిబిరం నిర్వహించారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కడెం,మార్చి 08, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని ఎలగడప, మాసాయిపేట,తదితర గ్రామాల్లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏలగడప ఎంపీపీ ఎస్ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రహీం మొహమ్మద్ సలీం మాజీ ఎంపీటీసీ నర్సింగ్ రమేష్,దుర్గం రాజేష్ హరిఫ్ మాజీ సర్పంచ్ ఏ సత్యమ్మ గంగన్న పాఠశాల హెచ్ఎం కోచనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలు నేహా,వాలంటీర్ జోష్ణ ,అంగన్వాడి టీచర్ రత్నమాల,హెల్పర్ కవిత , వీవో అధ్యక్షురాలు రాధలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పోషకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



సింగరేణి ఆధ్వర్యంలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**మందమర్రి మార్చి 8, సూర్య మేజర్ న్యూస్.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్ అధ్యక్షతన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, విశిష్ట అతిధి (జడ్పిహెచ్ఎస్ మందమర్రి) హెడ్ మిస్ట్రెస్





పద్మజ, గౌరవ అతిథులు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్ జయవాని, ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మను పూజించు, భార్యను ప్రేమించు, సోదరుని దీవించు, ముఖ్యంగా స్త్రీని గౌరవించు ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందుకుంటారని, ఎక్కడ స్త్రీలు గౌర వించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనను ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుందని స్పష్టం చేశారు. కనుక నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని, సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యా పిల్లలకే కాకుండా ఏరియాలోని పరిసర గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, డ్రైవింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణ తరగతులను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆద్యంతం ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించుకున్న ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మందమరి ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివై పిఎం ఎండి ఆసిఫ్, సంక్షేమాధికారులు సందీప్, రవి కుమార్, రవళి, కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, మహిళలు, మహిళా ఉద్యోగినిలు, లేడీస్ క్లబ్ మెంబర్స్, సేవా సమితి సభ్యులు, ఫ్యాకల్టీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన

# దుండగులను కఠినంగా శిక్షించాలి

**- మాదిగ హక్కుల దండోరా**

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు**

**బెల్లంపల్లి, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్:**

మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చిలుక రాజనర్సు





మాదిగ మాట్లాడుతూ శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండలు వేసి అవమానించిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగ శిక్షించాలని పోలీస్ ఉన్నత అధికారులను కోరుతున్నాము అని అన్నారు. మళ్ళీ ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఇదే కాకుండా దేశంలో, రాష్ట్రంలో మహానుభావుల విగ్రహాలను అవమానించడం, ధ్వంసం చేయడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడం అంటే యావత్ దేశాన్ని అవమానించడమే అవుతుందని, దుండగులు ఎంతటి వారైన సరే వారిపై రాజద్రోహం కేసు పెట్టాలని, మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుందని అన్నారు.ఈ దేశంలో అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కుల కలిపించిన మహానుభావుడు,బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచమే గుర్తించన విశ్వ మేధావి అంబేద్కర్ కు ఈ రకంగా జరుగుతున్న అవమానాలను బహుజనులు, ప్రజాస్వామిక వాదులు, మేదావులు ముక్త కంఠంతో ఖండించాలని కోరుతున్నమని అన్నారు.

# ఘనంగా సనాతన ధర్మ సేవా సమితి

**ఒకటవ వార్షికోత్సవం**

**గుడిహత్నూర్ మార్చి 08 మేజర్ సూర్య న్యూస్ :**

గుడిహత్నూర్ కేంద్రంలోని మన్నూర్ గ్రామ సమీపంలో కన్నమే ఫంక్షన్ హాల్‌లో జరిగిన సనాతన ధర్మ సేవా సమితి గుడిహత్నూర్ శాఖా ఒకటవ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి హిందూసోదరులు, సోదరీమణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా గిరీష్



కుమార్ జోషి నాందేడ్ పాల్గొని మాట్లాడుతూ హిందువులు అందరు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది, మన ధర్మాన్ని



మనమే కాపాడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ్ మహారాజ్ , సనాతన ధర్మ సేవా సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేమావలలో నూతన విద్య వనరుల కేంద్రం ప్రారంభం

**మావల,మార్చి 8,సూర్య మేజర్ న్యూస్**



మావలలో నూతనంగా ఏర్పాటుచేసిన మండల విద్యావనరుల కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజలింగు, ఎంపిడివో శంకర్, సెక్టోరియల్ ఆఫీసర్ నారాయణ, ఎమ్మార్వో వేణు, ఎంఈఓ సరోజ, సిసివో రమేష్, సీఆర్పీ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొనగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఈఓ సరోజ ని శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, ఫేరోజ్ తదితరులు ఉన్నారు.

## చుక్కల దుప్పి నీ కాపాడిన గ్రామస్తులు

**కడెం,మార్చి 08,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం చిట్యాల గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో నుండి శనివారం వన్యప్రాణి చుక్కల దుప్పిని కుక్కలు తరుము వస్తుండగా గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో దుప్పి పడిపోయి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా గ్రామస్తులు గమనించి అటవీ అధికారులకు సమాచారం అందించి దప్పిని బయటకు తీసి ఘటనా



స్థలానికి చేరుకున్న అటవీ సిబ్బందికి దుప్పిని అప్పగించగ వారు దుప్పికి ప్రతమ చికిత్సలు అందించి సమీప అడవిలో దుప్పిని వదిలిపెట్టారు. దుప్పిని కాపాడిన గ్రామస్తులను అటవీ అధికారులు అభినందించారు.

## మహిళలు లేనిదే సృష్టి లేదు

### - ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

**మంచిర్యాల టౌన్, మార్చ్ 8,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలు లేనిదే సృష్టి లేదు అని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో



కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లను శాలువాతో సన్మానించి,చిరు కానుక మహిళలకు అందజేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మహిళా అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు అన్ని రంగాలలో పురుషుల తో సమానం గా పోటీ పడాలని అన్నారు.మహిళలు లేనిదే సృష్టి లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో

## మహిళలకు ఆటల పోటీలు

**రామకృష్ణాపూర్, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ దన్ సింగ్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ఆట పాటలు పోటీలు నిర్వహించడం జరిగింది, అనంతరం గెలిచిన వారికి బహుమతులు ఇచ్చి సత్కారమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి . బిజెపి బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ దన్ సింగ్. బిజెపి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పాకాల శ్రీలత. బిజెపి మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి. సీతాలు. బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న రాణి. గోమాస కమల. బిజెపి పట్టణ . తోట పద్మ. కట్ట రజిని. మోసం అనూష. వేముల స్వాతి గాజంగి రమాదేవి మాజీ అధ్యక్షులు వేముల అశోక్ సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్. జిల్లా నాయకులు వైద్య శ్రీనివాస్ .జి రెడ్డి కలదర్ రెడ్డి. ముద్దసాని శ్రీనివాస్. మోత్కూరు దేవేందర్. శెట్టి రమేష్ .మామిడాల రాజయ్య. జంగంపల్లి చంద్రమౌళి. ఉర్సు నరసయ్య. కట్ట కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.



### కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్

## 9వ వర్ధంతి సభ పోస్టర్ల విడుదల

**మంచిర్యాల టౌన్,మార్చ్ 8,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాలలోని మార్క్స్ భవన్‌లో శనివారం అమరుడు రవన్న తొమ్మిదవ వర్ధంతి సభ ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా పోస్టర్స్ విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఐ( ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ



జిల్లా కార్యదర్శి.ఏ.లాల్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీకీ రాష్ట్ర కార్యదర్శిగా అజ్ఞాతంలో ఉండి గత 40 సంవత్సరాల పైగా పార్టీని నడిపించడంలో కీలక పాత్ర పోషించారు అన్నారు.రాష్ట్ర కార్యదర్శి తో పాటు సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జాతీయ కమిటీ సభ్యునిగా కొనసాగుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీని విస్తరించడం లో కీలక పాత్ర పోషించారు అన్నారు.నూతనంగా దళాలను ఏర్పాటు చేసి అనేక దళాలకు నాయకత్వం వహించారు అన్నారు.తన జీవితాంతం బడుగు బలహీన పేద వర్గాల కోసం నిస్వార్థంగా పనిచేసి అమరుడయ్యాడు అన్నారు.నిర్బంధంలో సైతం ప్రభుత్వ బలగాలకు చిక్కకుండా అనేక పోరాటాలను సృష్టించాడు అన్నారు. రవన్నలాంటి విప్లవ ప్రజా పోరాట నాయకుడు అమరడు కావడంతో పార్టీకి ప్రజా పోరాటాలకు తీవ్రమైనటువంటి నష్టం జరిగింది అన్నారు. రవన్నలాంటి అగ్రస్థాయి నాయకత్వాన్ని కోల్పోయింది అన్నారు.సిపిఐ( ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ ( రవన్న) 9.వ వర్ధంతి సభ ను ఖమ్మం లో పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఈ వర్ధంతి సభకు మంచిర్యాల జిల్లా నుండి విప్లవ పార్టీ నాయకులు,కార్యకర్తలు,సాంభూతిపరులు మేధావులు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు డి. బ్రహ్మానందం,తాళ్లపల్లి శ్రీనివాస్,మేకల రామన్న,డి.శ్రీకాంత్, భగత్ రాజేష్,సురేందర్,మహేందర్,అరుణ రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ ప్రయాణం ప్రాంగణంలో

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

**నిర్మల్ మార్చి 8, సూర్య మేజర్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నిర్మల్ ప్రయాణం ప్రాంగణంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.నిర్మల్ ఆర్.డి. ఓ.రత్నాకళ్యాణి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు రేణుక,పద్మ,వాణి, జ్యోతి చందన ఉపద్యాయులు,వ్యాపారులను మొదలగు వారిని ఘనంగా సన్మానించారు.ఉద్యోగంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన మహిళా కండక్టర్లను ప్రశంషా పత్రాలు శాలువలతో సన్మానించారు.సాంస్కృత కార్యక్రమాలతో అందరినీ అలరించారు.కూచిపూడి.భరత నాట్యలతో ప్రయాణం ప్రాంగణమంతా సందడి సందడి చేశారు.ఆర్టీసీ పురుష ఉద్యోగుల సతీమణులను సన్మానించారు.కేకులు కట్ చేసి స్వీట్లుపంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమములో డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్,అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎం ) నవీన్ కుమార్, మహిళా ఉద్యోగులు,పురుష ఉద్యోగులు,ప్రయాణికులు పాల్గొన్నారు.









## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### - కంది మౌనా శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ ,మార్చి 8,సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత ఆధునిక యుగంలో ఈ రంగం ఆ రంగం అని కాకుండా మహిళలు అన్నిరంగాలలో రాణించాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రామిక భవన్ , ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో కుమ్రంభీం కాలనీలో నిర్వహించిన వేర్వేరు కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువా,పుష్ప గుచ్ఛంతో సత్కరించారు.ఈ సందర్భంగా కంది మౌనా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అన్నారు.మనం పూజించే దేవుడు కూడా ఒక అమ్మకు కొడుకే అన్నారు.ముందుగా తల్లిగా మనం మన కుటుంబాన్ని మంచిగా తీర్చి దిద్దుకోవాలన్నారు. వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి , తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అంతరిక్ష యానం చేసిన తొలి భారత వ్యోమగామి కల్పన చావ్లా లాంటి మహిళల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మనం ఎదగాలంటే ముందుగా చదవుండాలన్నారు. మన పిల్లలను బాగా చదివించాలన్నారు. ప్రతీ రంగంలో ముందుకు సాగాలన్నారు.స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తుండడం హర్షనీయమన్నారు. సమానత్వం కోసం పోరాటం ఇంకా సాగాలన్నారు.మన శక్తి ని మనం నమ్ముకుంటే ఏ శక్తి మనల్నీ ముందుకు సాగకుండా ఆపలేదని స్పష్టం చేసారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమైక్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముడుపు నళిని రెడ్డి, భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి అమీనా ఖాన్, భారత జాతీయ మహిళా సమైక్య సీనియర్ నాయకురాలు కాస్తాల లక్ష్మి, శ్రీలేఖ ,గైదానే లత,దేశెట్టి ప్రభావతి,సోనియా మంథని,నేరెళ్ల లక్ష్మి, ఖయ్యూం ఆదివాసీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### శాంతినికేతన్ విద్యాలయంలో

## ఘనంగా మహిళ దినోత్సవం

**కడెం,మార్చి 08,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం లింగాపూర్ గ్రామాల్లోని శాంతినికేతన్ విద్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయురాలు నీ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు




మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటాలని, పేర్కొన్నారు. దేనికి భయపడకుండా ధైర్యంగా ముందుకెళ్లాలని సూచించారు.

**వాంకిడిలో...**

వాంకిడి మండలంలోని జెత్వన్ బుద్ధ విహార్ అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూజ్య భంతే భదంత్ ధమ్మ సారథి, భంతే రాహుల్, భంతే వినయ్ ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా భంతే ధమ్మ సారథి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అభివృద్ధి చెందాలి అని అన్నారు. మహిళా ప్రగతి అంటే దేశ ప్రగతి అని పేర్కొంటూ, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుల సేవలను కొనియాడారు.అయితే, సావిత్రి బాయి ఫూలే మహిళల విద్య కోసం పాఠశాలలు స్థాపించారని, రమాబాయి భీమ్‌రావు అంబేద్కర్ భీమ్‌రావు అంబేద్కర్ విద్యాభ్యాసానికి అండగా నిలిచారని, మాతా జిజాబాయి స్వరాజ్యం కోసం తన కుమారుడిని గొప్ప వీరుడిగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. వీరి సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ తన అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జైరాం ఉప్రె, దుర్గం సందీప్, ధర్మ బాయి, స్రవంతి, విక్త బాయ్ పందు ఝాడే, ప్రతాప్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితంలో అన్యువల్ డే మరిచిపోలేని రోజు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ఫేర్ వెల్ డే, అన్యువల్ డే లు విద్యార్థుల జీవితంలో మరిచిపోలేని రోజు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫేర్ వెల్ డే, అన్యువల్ డే కార్యక్రమానికి డి.సి.ఓ. శ్రీధర్, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఫేర్ వెల్ డే, అన్యువల్ డే







మరిచిపోలేని రోజు అని అన్నారు. పాఠశాలలో విద్య అభ్యసించేందుకు ప్రవేశించే విద్యార్థి 10 సంవత్సరాలలో ఎక్కువ కాలం పాఠశాలలోని గడుపుతాడని, పాఠశాల విద్య పూర్తి చేసుకుని ఉన్నత విద్య దిశగా అడుగులు వేస్తాడని, అనంతరం సమాజంలోకి వస్తాడని అన్నారు. తాను కూడా స్వయంగా నవోదయ పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్య అభ్యసించానని, అనంతరం ఐ.ఐ.టి. లో ప్రవేశించి 3200 ర్యాంక్ సాధించానని అన్నారు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, సీనియర్లు తన జీవితంలో ఎంతో నేర్పించారని, పాఠశాల విద్య ప్రతి విద్యార్థికి స్వేచ్ఛ, క్రమశిక్షణ, కష్టపడే తత్వం, స్నేహం నేర్పిస్తుందని తెలిపారు. పాఠశాల విద్యా వ్యవస్థ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే విధంగా రూపొందించబడిందని, ధనికులైన, పేదలైన పాఠశాలలో అందరిని ఒకే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని, సమయాన్ని వృధా చేయకుండా ఉన్నత స్థాయికి ఎదిగేలా పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలు, క్రీడలలో రాణించాలని, ఎదురయ్యే అన్ని రకాల సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసిన అనంతరం తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయం -డీసీపీ భాస్కర్.

**మంచిర్యాల టౌన్, మార్చ్ 8,సూర్య మేజర్ న్యూస్ :** పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయం అని మంచిర్యాల డీసీపీ భాస్కర్ కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మంచిర్యాల డీసీపీ కార్యాలయం లో కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,మహిళా అధికారులు,సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సంధర్బంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని,వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని ,దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని,తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని,పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు,సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని,పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు,కోర్ట్ డ్యూటీ ఆఫీసర్,రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని,గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏసీపీ మంచిర్యాల రత్నపురం ప్రకాష్ ,ఇన్స్పెక్టర్ మంచిర్యాల ఎస్ ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ మహిళా పోలీస్ స్టేషన్ నరేష్ ,సీ ఐ తాండూర్ కుమార స్వామి, పోలీస్ సిబ్బంది పాలుగోన్నారు.



## ఎస్ ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులకు సన్మానం

**చింతలమానేపల్లి, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీధులను శుభ్రంగా ఉంచుతూ, ప్రతిరోజూ ఉదయం నుంచి పలు వార్డుల్లో వీధులగుండా శు ద్ధి చేస్తూ, గ్రామానికి పట్టుకొమ్మలుగా ఉన్నటువంటి పారిశుద్ధ కార్మికులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ అన్నారు. కార్మికుల పని, పరిస్థితులు, వేతనాలు మొదలగు అన్ని విషయాలలో మహిళలకు సమానత్వం ఉండి, అన్నింటి కోసం పురోగతి చెంది, గ్రామీణ మహిళా సాధికారత సాధించాలని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, విద్య, వైద్యం మొదలగు అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగుతున్నారని, అలాంటి మాతృమూర్తులకు మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య మహిళా కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి తూమోజు వెంకటేష్, యూత్ కోశాధికారి గుర్లె అశోక్, కార్యదర్శి కావూడె సాయి కిరణ్, లెండుగురె శ్రీకాంత్ నాగరాజ్, చింటూ, గోపాల్, జుమిడి మాధవ్,చంద్రు కారోబార్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గంగన్న ను పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు

**మామడ , మార్చి 8, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలం కేంద్రానికి చెందిన చిన్న గంగన్న గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి నిజాంబాద్‌లో చికిత్స పొందిఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు చిన్న గంగన్న ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు .తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, మామడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏనుగు లింగారెడ్డి,మాజీ సర్పంచ్ లు బాపయ్య,శ్రీనివాస్,ప్రభాకర్ ,కాంగ్రెస్ నాయకులున్నారు.

# గ్రామాలను కబలించే లాంగ్ వాల్ ప్రాజెక్టు వద్దే వద్దు


## - సింగరేణి సంస్థ గత హామీలు విస్మరించి నమ్మక ద్రోహం చేసింది.
## - ప్రజాబీప్రాయసేకరణలో ప్రభావిత గ్రామాల రైతుల డిమాండ్.

**బెల్లంపల్లి, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్:**

గ్రామాలను కబళించే శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టును సింగరేణి సంస్థ చేపట్టవద్దని ప్రభావిత గ్రామాల రైతులు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీకి చెందిన ప్రభావిత గ్రామాల రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున లాంగ్ వాల్ ప్రాజెక్టు వద్దంటూ నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ రైతులు భయపడకుండా పోలీసులను తోసుకుంటూ సభా వేదిక వద్దకు వచ్చి గళంవిప్పారు. ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్న సమయంలో పలువురి ప్రసంగాలను అడ్డుకొని నిరసన తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలో చేపట్టనున్న శాంతిఖని పాత బొగ్గు గని ఆవరణలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సభావత్ మోతీలాల్ అధ్యక్షతన నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి లక్ష్మణ్ ప్రసాద్ పాల్గొన్నారు. శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు పునర్ ధృవీకరణ కేటగిరిపై నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, లింగాపూర్ మాజీ సర్పంచ్



కార్మ్కారి వెంకటేష్, రైతులు చదువుల వెంకటరమణ, ఆర్. ఉమా మహేశ్వరరావు, సబ్బని ముక్తేష్, సింగరేణి యాజమాన్యం శాంతిఖని లాంగ్ వాల్ పై బట్వాన్ పల్లిలో 2004లో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో నాటి జీఎం ఆంటోని రాజ,జిల్లా కలెక్టర్ వికాస్ రాజ్ లు ఇచ్చిన హామీలు విస్మరించారని రైతులు పేర్కొన్నారు. అయితే గ్రామాలైన లింగాపూర్, ఆకెనపల్లి బట్వాన్‌పల్లి ,పెర్కపల్లి తాళ్లగురిజాల, దుగినపల్లి గ్రామాల్లో శాంతి ఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు మూలంగా చెరువులు,కుంటలు ఎండి పోయి పంటలకు నీరులభించక, 2 వేల బోర్లు, 200 ఎకరాలకు సాగునీరు అందించే లింగాపూర్ శంకర్ చెరువు, బోర్లు ఎండిపోయి కరెంటు మోటార్లు కాలిపోయి పంట పొలాలకు నీరు అందక వేలాది ఎకరాలు బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు గ్రామాల్లో రోడ్లు, సి ఎస్ ఆర్ నిధులు డిఎంఎఫ్టి నిధులు తమ గ్రామాలకు కేటాయించకుండా ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని రైతులు పేర్కొన్నారు. ఏర్పాటు చేస్తామని పునరావాస చర్యలు చేపడతామని ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని ఇచ్చిన హామీలు సింగరేణి నెరవేర్చలేదని ఆవేదన రైతులు వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలను సర్వనాశనం చేసే, గ్రామాలను వల్లకాడుగా చేసే లాంగ్ వాల్ ప్రాజెక్టు చేపట్టవద్దని బట్వాన్ పల్లి, లింగాపూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులు సభలో కంటతడిపెట్టుకున్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, రైతు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడి మడుగుల మల్లయ్య ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం డీ చాంద్ పాషా,టీ బీ జీ కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్,బీ ఎమ్మెస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కె శ్రీనివాసరాజు, సీఐటీయూ మందమర్రి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, సీనియర్ ఏఐటీయూసీ నాయకుడు చిప్ప నర్సయ్య ,సింగరేణి సంస్థ పర్యావరణ విభాగం జిఎం బానోతు సైదులు మందమర్రి ఏరియా జిఎం జి దేవేందర్ లతో పాటు పెద్దసంఖ్యలో రైతులు,ప్రజలు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# కార్మికుల చిరకాల వాంఛలపై చారిత్రాత్మక ఒప్పందం

**- ఏఐటియుసి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు**

**మందమర్రి, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి చరిత్రలో నిలిచిపోయే విధంగా కార్మికుల చిరకాల వాంఛలపై చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఏఐటీయూసీ ఆద్వర్యంలో టపాసులు పేల్చి ఏరియా వర్క్ షాప్ లో సంబరాలు జరుపుకున్నారు. శనివారం ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సిహెచ్ పి శర్మ అధ్యక్షతన, ఏరియా ఉపాధ్యక్షుడు భీమనాదుని సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను ఒప్పంద రూపంలో సాధించిన తీరును కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సిఎండి తో మొదటి సారి జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల చిరకాల కోరికలు, గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటిసి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను ఒప్పంద రూపంలో సాధించామని హర్షం వ్యక్తం చేశారు. సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు, టెక్నికల్ స్టాఫ్ కు సూటబుల్ జాబ్, సొంత ఇల్లు ఉన్న వారికి క్వార్టర్ వెకేషన్, హైదరాబాదులో కార్పొరేట్ హాస్పిటల్ నిర్మాణం, హైదరాబాదులో నివాసం ఉంటున్న పదవి విరమణ పొందిన కార్మికులకు సింగరేణి భవన్లో మందులు ఇచ్చుటకు, అన్ని రకాల డెసిగ్నేషన్లను మార్చుటకు, బదిలీ వర్కర్ బదులు జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా మార్పు చేయుటకు అంగీకరించడం జరిగిందని తెలిపారు. అలాగే మారుపేర్లపై పనిచేసిన



వారి పిల్లలకు డేట్ ఆఫ్ బర్త్ (పుట్టిన రోజు) మార్చు, 11 రకాల అలవెన్సుల పెంపు, ప్లేడేల విషయంలో ఎన్ మైనస్ వన్ విధానానికి స్వస్తి పలుకుటకు అంగీకారం కుదిరిందన్నారు. అలాగే ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్థానిక జిఎంతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని వాటిలో భాగంగానే ఇంటర్నల్ రోడ్స్, డ్రైనేజీ సిస్టంను, పాత సివేజ్ లైన్లన్నీ తీసేసి కొత్త లైన్లు వేయడానికి ఒప్పందం చేసుకొని పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్మికుల ఐక్యతతో ఏఐటీయూసీ యూనియన్ యాజమాన్యంతో చర్చల ద్వారా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ మెన్ ఇన్స్ట్రక్టర్ ముల్కల్లపల్లి వెంకటేశ్వర్లు, ట్రేడ్ మెన్ ఇంచార్జ్ తిరుపతి, ఏరియా నాయకులు పెద్దపల్లి భానయ్య, ఆంథోనీ దినేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పారుపల్లి రాజేశం, సేఫ్టీ కమిటీ సభ్యులు వేణు, ఎగ్గేటి రాజేశ్వర్ రావు, కొండు వెంకటేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్దే సమాజ అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని పలు పాఠశాలల విద్యార్థులచే బాలికలు, మహిళల ప్రాముఖ్యత పై ప్రదర్శింపబడ్డ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలువురు





ఎఎన్ఎం, ఆశా, తదితర మహిళలు మాట్లాడుతూ, నిత్య జీవితంలో మహిళల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో తమ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అందరి ఇండ్లలో చిన్నతనం నుంచే బాలురతో సమానంగా బాలికలను పెంచాలన్నారు. బాలికలకు మంచి విద్యను అందించి, వారు జీవితంలో గొప్పగా ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు. నేడు ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటు వల్ల మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు మొదలుకొని, గొప్ప వ్యాపారవెత్తలుగా ఎదుగుతున్నారని తెలిపారు. మహిళలు అంతా తమ వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దేశ, ప్రపంచ అభివృద్ధిలో మహిళలు నేడు కీలక పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక మాట్లాడుతూ, మహిళలందరికీ మహిళల హక్కులు, చట్టాలు, రక్షణ లపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో వీటిపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అణగదొక్కబడిన మహిళలకు న్యాయ సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. మహిళలు పరిపూర్ణంగా తమ హక్కులను పొందినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని తెలిపారు.

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలని అన్నారు. సమాజం, కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మహిళల హక్కులను కాపాడడం, సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని అన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై మహిళలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

అనంతరం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్వహించిన పలు పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కలెక్టర్, అధికారులు ప్రశంసా పాత్రాలు, అందజేసి వారిని అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మహిళా ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. మున్ముందు మరింత ఉత్సాహంతో పనిచేసి, విధి నిర్వహణలో ఉత్తమంగా నిలవాలన్నారు. అంతక ముందు జిల్లా అధికారులు కలిసి జిల్లా కలెక్టర్ ను సన్మానించారు.

ఆ తర్వాత కలెక్టరేట్ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను కలెక్టర్ పరిశీలించి, బాగా ముగ్గులు వేసిన వారికి జ్ఞాపికలను అందజేసి, అభినందించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి,డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ నాగమణి, జిల్లా అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మహిళలు, ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో
# ఘనంగా మహిళా దినోత్సవం

**సోన్, మార్చి 8 సూర్య మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్బంగా అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ రేవతిని,మధ్యాహ్న భోజన నిర్వాహకులు సువర్ణ,కవితలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు నాగేష్ కుమార్,ఉపాధ్యాయులు ఆసిఫ్ అలీ,శ్రీనివాస్ రావ్,ప్రకాష్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా పలువురు మహిళలు సన్మానించిన ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పలువురు మహిళలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మగవారితో పాటు సమానంగా పోటీ పడుతూ అన్ని రంగాల్లో ముందు నడుస్తున్న మహిళలు మెరుగైన సమాజం నిర్మాణం కోసం పని చేయడం అభినందనీయమని కొనియాడారు. మహిళా అంటే వంటింటికే పరిమితం కాకుండా సమ సమాజ స్థాపనలో ప్రత్యేక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామారావు మాజీ సర్పంచ్ లు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలో కూరగాయల మేళా

**భైంసా టౌన్,మార్చ్ 08,సూర్య మేజర్ న్యూస్**

శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి బైంసా పాఠశాలలో శనివారం విద్యార్థు లకు పాఠశాలలో పాఠ్యాంశంలోని భాగంగా, కూరగాయలు పండ్లు, స్వయంగా ప్రదర్శించడం జరిగింది వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది తినండి,తరచుగా- ఉండండి ఆరోగ్యంగా విద్యార్థులు పండ్లు, కూరగాయలు,మార్కెట్లపై అవగాహన కలిగించడం, పండ్లలో కూరగాయల్లో, ముఖ్యమైన విటమిన్లు ,ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి, వ్యాధుల రక్షణకు కాపాడుతాయి, కూరగాయలు పండ్లు తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి ,జీర్ణ క్రియ, దీర్ఘకాలిక వ్యాధులు, పిల్లలకు రాకుండా ఉండాలంటే పండ్లు ,కూరగాయలు అనునిత్యం పరిపుష్టిగా నచ్చిన రకంగా తినాలి, అన్ని ఏమి తినాలి ,ఎలా తినాలి దానిపైన విద్యార్థులకువివరించడం జరిగింది ఇలా చేయడం ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు,విక్రయించడం,కొనుగోలు చేయడం, ధరలు, దుకాణం, వీటి పట్ల అభివృద్ధి కలుగుతుంది, సాగు నేల, పంటలు ఏ విధంగా పండించడంలో మేల్కొవలు, అన్నదాత కృషి చేయడం, వ్యవసాయ రంగం ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించవాటిని పాఠశాల ప్రబంధకారిని సభ్యులు, ఆచార్యులు, తిలకించి ఆనందం వ్యక్తం చేశారు ఇలాంటి కార్యక్రమంలో విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందుతుందని ప్రబంధ కారినిసభ్యులు తెలిపారు. పురస్తు గోపాల్ కిషన్ జిల్లా కార్యకరిణి సభ్యులు డి, శ్రీధర్,పెండేపు కాశీనాథ్, డాక్టర్ నగేష్, పాఠశాల ప్రధానచార్యులు గంగాధర్, ఆచార్యులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

